RNI-TELTEL/2017/72695

21 డిసెంబర్ 2022

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :291

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## డ్రగ్స్ టెస్టుపై కేటీఆర్ వ్యాఖ్యలకు ఎంపీ అర్వింద్ కౌంటర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** డ్రగ్స్ టెస్టు పై మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ అర్వింద్ కౌంటర్ఇచ్చారు. డ్రగ్స్ టెస్టు ప్రస్తావన కేటీఆరే ముందు తీసుకువచ్చారని అర్వింద్ అన్నారు. గతంలో డ్రగ్స్ టెస్టు చేయించుకోవాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్ చేశారని ఆయన గుర్తుచేశారు. విమర్శలు వచ్చినప్పుడు స్వచ్ఛందంగా టెస్టు చేయించుకోవాలని.. దానివల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. నీ గోర్లు, జుట్టు, చర్మం ఎవరికి కావాలంటూ కేటీఆర్ పై విమర్శలు చేశారు. అసలు కేటీఆర్?కు లవంగానికి, తంబాకుకు తేడా తెల్వదని అర్వింద్ విమర్శలు చేశారు. జీహెచ్ఎంసీ

-మిగతా 2లో

# డ్రగ్స్ నిరూపిస్తవా..! చెప్పుదెబ్బలు తింటవా?

- వెంట్రుకలిస్తా.. గోర్లిస్తా.. టెస్ట్ చేయించుకో
- మోడీ.. బోడీ.. ఈడీ ఎవరొస్తరో రమ్మను
- ఎవరొచ్చినా భయపడ.. క్లీన్‌చిట్‌తో వస్తా
- తప్పని తేలితే బండీ.. కరీంనగర్
- చౌరస్తాలో చెప్పుతో కొట్టుకుంటవా?
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి కేటీఆర్ సవాల్
- దత్తతలు కాదు.. అభివృద్ధి సంగతి చూడు
- నియోజకవర్గంలో ఒక్క పనైనా చేసినవా?
- నువ్వు హిందువైతే వేములవాడకు
- ప్రధాన మంత్రితో 500 కోట్లు ఇప్పించు
- దమ్ముంటే మెగా టెక్స్‌టైల్స్ క్లస్టర్ తీసుకురా?
- ఫాల్తు మాటలు కట్టిపెట్టు: మంత్రి కేటీఆర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** డ్రగ్స్ కేసుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఫాల్తు మాటలు కట్టిపెట్టాలని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కే తారకరామారావు హెచ్చరించారు. దమ్ముంటే అభివృద్ధిపై మాట్లాడాలని సూచించారు. 'బండి సంజయ్.. నీ సవాల్ స్వీకరిస్తున్నా.. ఇక్కడే ఉంటా.. ఏ డాక్టర్‌నైనా తీసుకురా.. డ్రగ్స్ పరీక్షకు నేను సిద్ధం.. కిడ్నీ, రక్తం, చర్మం, వెంట్రుకలు కూడా ఇస్తా.. క్లీన్ చిట్‌తో బయటకు వస్తా.. అప్పుడు కరీంనగర్ కమాన్ చౌరస్తాలో నీ చెప్పుతో నీవు కొట్టుకుంటావా?' అని సవాల్ విసిరారు. మంత్రి కేటీఆర్ మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. వేములవాడ పట్టణంలో రూ.72 కోట్ల విలువైన వీటీడీఏ, ఆర్అండ్‌బీ పనులకు ఎమ్మెల్యే రమేశ్‌బాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. రుద్రంగి మండలంలో రూ.3.50 కోట్లతో నిర్మించిన కేజీబీవీ పాఠశాల భవనాన్ని ప్రారంభించారు.

తిరిగి వేములవాడకు చేరుకొని బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని, పార్టీ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం సిరిసిల్లలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 'మోడీ, బోడీ, ఈడీ.. రమ్మనండి ఏం చేసుకుంటారో చేసుకోండి! మాకేం పర్లేదు. ఫాల్తు మాటలు, ఫాల్తు రాజకీయాలు ఎందుకు? అది హౌలాగాళ్లు చేస్తారు. దమ్మున్నోడైతే ప్రజలకు ఏమి చేస్తాడో చెప్పాలి. విచిత్ర జంతువుల్లా, విచిత్రంగా మొరుగుతున్న వీళ్లు (బీజేపీ నేతలు) మనుషులేనా? నాయకులేనా?' అని నిప్పులు చెరిగారు. 'భైంసాను దత్తత తీసుకోవడం కాదు! నిన్ను ఎంపీగా గెలిపించిన కరీంనగర్‌కు, సిరిసిల్ల నేతన్నకు నాలుగేండ్లలో చేసిన మంచి పని ఏంటో చెప్పి కాలవెట్టు. నీవు నిజంగా హిందువైతే, నీకు హైందవ ధర్మం మీద అంత ప్రేమే ఉంటే, చేతనైతే వేములవాడ రాజన్న గుడి అభివృద్ధికి ప్రధానమంత్రితో రూ.500 కోట్లు ఇప్పించు. అప్పుడు నీకంటే గొప్ప హిందువు లేదని ఒప్పుకొంటాం' అని సవాల్ చేశారు.

**దమ్ముంటే మెగా క్లస్టర్ తీసుకురా**

ఢిల్లీలో బాగా పలుకుబడి ఉన్నదని

-మిగతా 2లో



## కేసీఆర్‌తో పంజాబ్ సీఎం భేటీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీని ఏర్పా టు చేసి, జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించిన పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం కే చంద్రశేఖర్ రావుకు పంజాబ్ సీఎం భగవంత్‌మాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌తో మాన్ మంగళవారం భేటీ అయ్యారు. దేశ రాజకీయ పరిస్థితులతోపాటు తెలంగాణ ప్రగతి, పంజాబ్ రాష్ట్ర పాలన తదితర అంశాలపై ఇరువురు సీఎంలు చర్చించారు. అనంతరం భగవంత్ మాన్‌కు సీఎం కేసీఆర్ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించారు. ఈ సమావేశంలో ఎంపీ సంతోష్ కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్, ఎమ్మెల్సీలు ఎస్ మధుసూదనాచారి,


-మిగతా 2లో

## విద్యాశాఖలో త్వరలో ఖాళీల భర్తీ

**బీజేపీ సర్కార్‌కు రైతులంటే గిట్టదు**

**కల్లాల డబ్బులు 150 కోట్లు తిరిగి ఇవ్వాలట**

**ఆర్థిక శాఖ మంత్రి టీ హరీశ్‌రావు ఫైర్**




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలో భర్తీ చే స్తామని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఉపాధ్యాయ పదోన్నతులతోపాటు డీఈవో, డిప్యూటీ డీఈవో, ఎంఈవో పోస్టు లు, ఇతర ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. విద్యా సంవత్సరానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చేపట్టాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని చెప్పారు. మంగళవారం సిద్దిపేట జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

-మిగతా 2లో

## పదవులు ఇచ్చేది కేసీఆర్, కేటీఆర్ తప్ప నేను కాదు

- మల్లారెడ్డికి వ్యతిరేకంగా ఐదుగురు ఎమ్మెల్యేల సమావేశం
- తాను ఎవరితోనూ గొడవ పెట్టుకోనన్న మల్లారెడ్డి
- అందరితో మాట్లాడతానని వెల్లడి

-మిగతా 2లో




## ప్రజా సమస్యలపై ఆన్ లైన్ పోర్టల్ ఏర్పాటు చేయాలె




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రభుత్వ కార్యాలయాలలో 50% అధికారుల పనితీరు అధ్వానంగా ఉందని ప్రజా సమస్యలను తెలిపేందుకు ఆన్ లైన్ పోర్టల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ వెల్లడించారు. తెలుగు రాష్ట్రాలలో అధికారుల అవినీతి,

-మిగతా 2లో



## నిఘా పెంచండి

**భద్రతాదళాలకు పుతిన్ ఆదేశం**

- ఉక్రెయిన్ లోని నాలుగు ప్రధాన నగరాలను ఆక్రమించిన రష్యా
- ఆ ప్రాంతాల్లో పరిస్థితి క్లిష్టంగా ఉందన్న పుతిన్
- సరిహద్దుల్లో నిఘాను పెంచాలని ఆదేశం

-మిగతా 2లో


## 'మిల్లెట్స్ లంచ్' లో అన్ని పార్టీల నేతలు పాల్గొనడం సంతోషకరం



**హైదరాబాద్(శుభతెలంగాణ):** భారత పార్లమెంట్ ఆవరణలో మంగళవారం మధ్యాహ్నం వినూత్న కార్యక్రమం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో 'మిల్లెట్ ఓన్లీ లంచ్' కార్యక్రమాన్ని కేంద్రం ఏర్పాటు చేసింది. మిల్లెట్లతో తయారైన ప్రత్యేక వంటకాలను వడ్డించారు. '2023ని అంతర్జాతీయ మిల్లెట్ల సంవత్సరంగా గుర్తించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో పార్లమెంటులో ఏర్పాటు చేసిన ప్రత్యేక

-మిగతా 2లో

## చైనా, జపాన్ లో కొవిడ్ మళ్లీ విజృంభణ... రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం



- ప్రపంచదేశాల్లో మరోసారి కొవిడ్ తీవ్రత
- వారానికి 35 లక్షల కొత్త కేసుల నమోదు
- ఆందోళన వ్యక్తం చేసిన కేంద్రం
- కొత్త వేరియంట్లను గుర్తించాలని రాష్ట్రాలకు సూచన
- శాంపిళ్లను జీనోమ్ సీక్వెన్సింగ్ కు పంపాలని నిర్దేశం

-మిగతా 2లో

## ఎమ్మెల్యేలకు ఎర కేసుపైనే ఈడీ ప్రశ్నించింది

**ఎమ్మెల్యేలకు ఎర కేసుపైనే ఈడీ ప్రశ్నించింది**

**బీజేపీ కుట్రలను వివరించా**

**ఫిర్యాదుదారుడిని ప్రశ్నించడమా?**

**ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆశ్చర్యం**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎమ్మెల్యేలకు ఎర కేసుపై ఈడీ అధికారులు తనను విచారించారని ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నా రు. రెండోరోజైన మంగళ వారం హైదరాబాద్‌లో ఈడీ అధికారులు 8 గంటలపాటు ఆయనను విచారించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..

-మిగతా 2లో


# నేడు తెలంగాణలో టీడీపీ సభ... హాజరుకానున్న చంద్రబాబు



- టీడీపీ శంఖారావం పేరిట సభ
- ఖమ్మం సర్దార్ పటేల్ మైదానంలో బహిరంగ సభ
- హైదరాబాద్ నుంచి భారీ వాహనశ్రేణితో వెళ్లనున్న చంద్రబాబు
- అన్ని పార్లమెంట నియోజకవర్గాల్లో సభలకు టీడీపీ ప్రణాళిక

-మిగతా 2లో

# కేసీఆర్ న్యూట్రిషన్ కిట్



- అందిస్తున్న పోషకాహారం విలువ రూ.1,962
- 50 కోట్లతో పథకం అమలు.. ఒక్కొక్కరికి రెండుసార్లు పంపిణీ
- తొలుత ఎనీమియా అధికంగా ఉన్న తొమ్మిది జిల్లాల్లో కిట్ల పంపిణీ
- 1.25 లక్షల మందికి లబ్ధి.. నేడు ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో స్త్రీ, శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గర్భిణుల కోసం మరో పథకాన్ని అమలు చేయనున్నది. ఇప్పటికే కేసీఆర్ కిట్ అందజేస్తున్న ప్రభుత్వం తాజాగా గర్భిణులకు పౌష్టికాహార కిట్‌ను అందజేయను న్నది. ఇందులో రూ.1,962 విలువైన మరింత బలవర్ధకమైన పోషకాహారాన్ని అందించాలని నిర్ణయించింది. ఇందుకు రూ.50 కోట్లు ఖర్చు చేయనున్నది. ఒక్కొక్కరికి రెండుసార్లు ఈ కిట్‌ను అందించనున్నారు. ఈ పథకాన్ని

-మిగతా 2లో

## గుండెపోటుతో ఇద్దరు పోలీస్ అభ్యర్థులు మృతి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పోలీస్ కొలువుల కోసం నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలో పాల్గొని గుండెపోటుకు గురైన ఇద్దరు అభ్యర్థులు ప్రాణాలు విడిచారు. వివరాలు ఇలా.. హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీలో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఫిజికల్ టెస్ట్‌లు

-మిగతా 2లో

## ‘మిల్లెట్స్ లంచ్’ లో అన్ని పార్టీల నేతలు పాల్గొనడం సంతోషకరం

-మొదటి పేజి తరువాయి

కార్యక్రమానికి హాజరయ్యాను. మిల్లెట్ వంటకాలు వడ్డించారు. అన్ని పార్టీల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరం’ అని ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు. 2023ను అంతర్జాతీయ మిల్లెట్? సంవత్సరంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ఈ క్రమంలో వీటి ప్రాధాన్యతను చాటిచెప్పడం, మిల్లెట్లకు ప్రచారం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర తోమర్, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్కర్ తో పాటు ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గేలు ఒకే టేబుల్ పై కూర్చొని భోజనం చేశారు.

## నిఘా పెంచండి

-మొదటి పేజి తరువాయి

ఉక్రెయిన్ పై రష్యా దాడి కొనసాగుతోంది. ఇప్పటికే ఆ దేశంలోకి ప్రధాన నగరాలైన డొనెట్స్క్, లుహాన్స్క్, జపోరిజియా, ఖేర్సన్ లను రష్యా ఆక్రమించుకుంది. అయితే, ఈ ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉందని రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ స్వయంగా అంగీకరించారు. ప్రస్తుతం పుతిన్ బెలారస్ పర్యటనలో ఉన్నారు. తాజాగా ఆయన సెక్యూరిటీ సర్వీసెస్ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, ఆ ప్రాంతాల్లోని ప్రజలకు భద్రతను కల్పించేలా సరిహద్దుల్లో నిఘాను పెంచాలని ఆదేశించారు. రష్యాలో ఉన్న దేశ ద్రోహులపై కూడా నిఘా పెట్టాలని ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ కు ఆదేశాలను జారీ చేశారు. మరోవైపు, మూడున్నరేళ్ల తర్వాత బెలారస్ లో పుతిన్ పర్యటిస్తున్నారు. బెలారస్ ను కూడా యుద్ధ రంగంలోకి దించే ప్రయత్నాలను పుతిన్ చేస్తున్నారంటూ అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

## పదవులు ఇచ్చేది కేసీఆర్, కేటీఆర్ తప్ప నేను కాదు

**హైదరాబాద్ :** నామినేటెడ్ పదవుల భర్తీలో మంత్రి మల్లారెడ్డి ఏకపక్షం గా వ్యవహరిస్తున్నారంటూ ఐదుగురు బీఆర్ఎస్
ఎమ్మె ల్యేలు నిన్న ఆరోపించిన సంగతి తెలిసిందే. వీరిలో అరికెపూడి గాంధీ, మైనంపల్లి హన్మంతరావు, వివేకానంద్, మాధవరం కృష్ణారావు, భేతి సుభాష్ రెడ్డి ఉన్నారు. వీరంతా హైదరాబాద్ శివారులోని మైనంపల్లి నివాసంలో సమావేశమయ్యారు. నామినేటెడ్ పదవులను తన నియోజకవర్గం మేడ్చల్ నాయకులకే మల్లారెడ్డి కట్టబెడుతున్నారని వారు విమర్శించారు. ఈ భేటీ రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.
ఈ నేపథ్యంలో మల్లారెడ్డి స్పందిస్తూ... పదవులు ఇచ్చేది కేసీఆర్, కేటీఆర్ తప్ప తాను కాదని అన్నారు. తాను గాంధేయవాదినని, ఎవరితోనూ గొడవ పెట్టుకునే రకం కాదని చెప్పారు. జిల్లాకు చెందిన అందరు ఎమ్మెల్యేలతో మాట్లాడతానని అన్నారు. అవసరమైతే వారందరినీ తన ఇంటికి ఆహ్వానిస్తానని చెప్పారు. కావాలనే కొందరు ఈ విషయాన్ని పెద్దది చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, ఇంటి సమస్యలను అందరం కలిసి పరిష్కరించుకుంటామని చెప్పారు.

## చైనా, జపాన్ లో కొవిడ్ మళ్లీ విజృంభణ... రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

**హైదరాబాద్ :** చైనా, జపాన్, అమెరికా, కొరియా, బ్రెజిల్ దేశాల్లో కరోనా వైరస్ ఉన్నట్టుండి విజృంభిస్తుండడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ఇవి కొవిడ్ ఫోర్త్ వేవ్ కు సంకేతాలు కావొచ్చని, జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో, భారత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది.
కరోనా పరీక్షల శాంపిళ్లను జీనోమ్ సీక్వెన్సింగ్ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. ప్రస్తుతం నమోదవుతున్న కరోనా కేసులు ఏ వేరియంట్ అన్నది తెలుసుకోవాలని నిర్దేశించింది. ప్రపంచవ్యాప్తంగా వారానికి 35 లక్షల కరోనా కేసులు నమోదవుతున్న తరుణంలో ఈ మహమ్మారి ముప్పు ఇంకా తొలగిపోలేదన్న విషయం అర్థమవుతోందని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ పేర్కొన్నారు. జీనోమ్ సీక్వెన్సింగ్ వల్ల కొత్త వేరియంట్ల ఉనికిని ప్రారంభంలోనే గుర్తించవచ్చని, తద్వారా అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచదేశాల్లో మరోసారి కరోనా కోరలు చాస్తున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ రేపు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

## నేడు తెలంగాణలో టీడీపీ సభ... హాజరుకానున్న చంద్రబాబు

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో టీడీపీ బలహీనపడింది. తెలంగాణ ఉద్యమ సమయంలో కొందరు నేతలు అప్పటి టీఆర్ఎస్ లో చేరగా, విభజన తర్వాత మరికొందరు కాంగ్రెస్ బాటపట్టారు. దాంతో తెలంగాణలో టీడీపీకి సరైన నాయకత్వమే లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో, తెలంగాణ టీడీపీని పునరుద్ధరించడంపై పార్టీ అధినేత చంద్రబాబు దృష్టి సారించారు. ఈ క్రమంలో, రేపు ఖమ్మంలోని సర్దార్ పటేల్ మైదానంలో టీడీపీ సభ ఏర్పాటు చేస్తున్నారు. టీడీపీ శంఖారావం పేరుతో ఏర్పాటు చేస్తున్న ఈ బహిరంగ సభకు చంద్రబాబు హాజరవుతున్నారు. హైదరాబాద్ నుంచి భారీ వాహనశ్రేణితో ఈ సభకు ఆయన వెళ్లనున్నారు. కాగా, ఖమ్మం సభకు 25 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి జనసమీకరణ చేపట్టనున్నట్టు తెలుస్తోంది. భవిష్యత్తులో అన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో సభలకు టీడీపీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## గుండెపోటుతో ఇద్దరు పోలీస్ అభ్యర్థులు మృతి

-మొదటి పేజి తరువాయి

నిర్వహిస్తున్నారు. ములుగు జిల్లా పందికుంట జీపీ పరిధిలోని శివతండాకు చెందిన బానోత్ రాజేందర్(27) ఈనెల 17న 1600 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని గుండెపోటుకు గురయ్యా డు. వెంటనే అతడిని 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడికి చేరుకున్న కొద్ది నిమిషాల్లోనే మళ్లీ గుండెపోటు రావడంతో వైద్యులు ఆర్ఐసీయూకు తరలించారు. రెండు రోజులుగా వైద్యానికి స్పందించక పోవడంతోపాటు సోమవారం అర్ధరాత్రి మరో మారు తీవ్ర గుండెపోటుకు గురికావడంతో మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.
యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మండలం వంగపల్లికి చెందిన ముడుగుల సతీశ్ (28) కొన్ని రోజులుగా కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాడు. సోమవారం నల్లగొండలో జరిగిన కానిస్టేబుల్ ఈవెంట్స్‌కు వెళ్లాడు. ఇందులో భాగంగా 1600 మీటర్ల రన్నింగ్ చేస్తూ అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోయాడు. గమనించిన పలువురు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. అక డ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. సతీశ్‌కు ఎనిమిది నెలల క్రితమే వివాహమైంది.

# కేసీఆర్ న్యూట్రిషన్ కిట్

-మొదటి పేజి తరువాయి

బుధవారం నుంచి అమలు చేయనున్నారు. గర్భిణుల్లో రక్తహీనతను అరికట్టడం, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఎదగడం, తల్లి ఆరోగ్యం పరిపుష్టిగా ఉండటం లక్ష్యంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌కు ప్రభుత్వం రూపకల్పన చేసింది. ముందుగా రక్తహీనత అధికంగా ఉన్న తొమ్మిది జిల్లాల్లో ఈ కిట్లు పంపిణీ చేస్తారు. కిట్ల పంపిణీని కామారెడ్డి కలెక్టరేట్ నుంచి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీశ్‌రావు, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కలిసి వర్చువల్ మోడ్‌లో ప్రారంభించనున్నారు. ఇదే సమయంలో మిగతా 8 జిల్లాల్లో జరిగే కార్యక్రమంలో స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

### ఒక్కో కిట్ ధర రూ.1,962

ప్రొటీన్స్ , మినరల్స్ , విటమిన్లు అధికంగా ఉండే పోషకాహారం ద్వారా రక్తహీనతను తగ్గించడం, హిమోగ్లోబిన్ శాతం పెంచడం ఈ కిట్ల లక్ష్యం. ఒకో కిట్‌కు ప్రభుత్వం రూ.1,962 ఖర్చు చేయనున్నది. మొదటి కిట్‌ను 13–27 వారాల మధ్య జరిగే రెండో ఏఎన్‌సీ సమయం లో, రెండోకిట్‌ను 28–34 వారాల మధ్య చేసే మూడో ఏఎన్‌సీ చెకప్ సమయంలో ఇవ్వనున్నారు. దాదాపు 1.25 లక్షల మంది గర్భిణులకు పథకం ఉపయోగపడనున్నది. మొత్తంగా రెండున్నర లక్షల కిట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. 9 జిల్లాల్లోని 231 ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు.

### ఎనీమియా నుంచి విముక్తి..

రక్త హీనత (ఎనీమియా) ను నివారించడం వల్ల ప్రసూతి మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న అనేక చర్యల కారణంగా ప్రసూతి మరణాల రేటు 92 నుంచి 43కు తగ్గింది. ఈ సంఖ్య ను మరింత తగ్గించేందుకు ప్రభుత్వం కేసీఆ ర్ న్యూట్రిషన్ కిట్స్ పథకాన్ని అమలు చేస్తున్నది.

### కేసీఆర్‌కిట్, న్యూట్రిషన్‌కిట్ నేపథ్యం ఇదీ..

ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళలు తీవ్రమైన రక్తహీనతను ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు దేశంలో అత్యుత్తమ విధానాన్ని అనుసరిస్తున్న రాష్ట్రాల్లో అధ్యయనానికి మహిళా ఐఏఎస్ అధికారుల బృందాన్ని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పంపించారు. సీఎంవో కార్యదర్శి స్మితా సభర్వాల్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ కమిషనర్ దివ్యా దేవరాజన్, ప్రస్తుత విద్యాశాఖ కార్యదర్శి, పూర్వ వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తూ సహా 8 మంది మహిళా ఐఏఎస్ అధికారులు తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో పర్యటించారు. వారి సిఫారసు మేరకు దేశంలో ఎక్కడాలేనివిధంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను రూపొందించారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ గర్భిణులకు వరంగా మారనున్నది.

### బిడ్డ కోసం కేసీఆర్ కిట్.. తల్లికోసం న్యూట్రిషన్ కిట్

తల్లి బాగుంటే ఇల్లు బాగుంటుంది. పిల్లలు బాగుంటే భావి భారతం బాగుంటుంది. తల్లీబిడ్డ సంరక్షణ కోసం సీఎం కేసీఆర్ దేశంలో
ఎకడా లేనివిధంగా మన రాష్ట్రంలో పథకాలు ప్రారంభించి, విజయవంతంగా అమలు చేస్తున్నారు. బిడ్డ సంరక్షణ కోసం కేసీఆర్ కిట్.. తల్లి సంరక్షణ కోసం న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నారు. న్యూట్రిషన్ కిట్.. పౌష్టికాహారాన్ని అందించి, తల్లీబిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అందించనున్నది.

## ప్రజా సమస్యలపై ఆన్ లైన్ పోర్టల్ ఏర్పాటు చేయాలె

-మొదటి పేజి తరువాయి

నాయకుల పని తీరుపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ 45 రోజుల పాటు సర్వే నిర్వహించింది. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అధ్యక్షతన సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు సర్వే రిపోర్టును రిపోర్టు విడుదల చేశారు. గత పది సంవత్సరాల నుంచి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ సమాజంలో మార్పు కోసం వినూత్న కార్యక్రమాలు చేస్తోందని జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా మార్చుకొని గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. నిజాయితీ అధికారులను, నాయకులను గుర్తించి సత్కరిస్తూ వారికి అండగా యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఉంటోందన్నారు. సర్వేలో గవర్నమెంట్ అధికారులకు లంచం ఇవ్వకపోతే 28 శాతం ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నారని తేలిందని పేర్కొన్నారు. 26 వేల 211 మంది సర్వేలో పాల్గొన్నారని తమకు తెలియచేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో చాలా కాంపిటేషన్ ఉంటోందని తెలిపారు. ఆఫీసులకు వెళితే లంచం అడుగుతున్నారని సర్వేలో తేలిందన్నారు. ఆఫీసుకు సంబంధం లేని ఇద్దరిని అక్కడ నియమించి..వచ్చిన వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాల్సిన అవసరం ఉందని..ఇందుకు ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ఒక నెంబర్ కేటాయించడం వల్ల ప్రజల్లో అవగాహన ఏర్పడుతుందన్నారు. అవినీతిని తగ్గించడానికి ఏమి చేయాలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సూచనలు చేస్తే బాగుంటుందని సూచించారు. ఈ సూచనలను కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే... ప్రభుత్వ డిపార్ట్ మెంట్ లకు నోటీసులు అందిస్తుందని.. ఎలాంటి అభిప్రాయం వెల్లడిస్తారో తెలియచేయాలని కోర్టు అడుగుతుందన్నారు. అవినీతిపై అందరూ సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

## విద్యాశాఖలో త్వరలో ఖాళీల భర్తీ

-మొదటి పేజి తరువాయి

చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, ఎమ్మెల్యే రఘునందన్‌రావు, అధికారులు హాజరయ్యారు. అంతకుముందు మనోహరాబాద్–కొత్తపల్లి రైల్వేలైన్ నిర్మాణ పనుల్లో భాగంగా సిద్ధిపేట శివారులో రైల్వే ట్రాక్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జడ్పీ సమావేశంలో జరిగిన వివిధ శాఖలపై చర్చలో మంత్రి మాట్లాడుతూ.. దుబ్బాకలో నిర్మించిన సీఎం కేసీఆర్ బడిని త్వరలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని, ప్రహరీ, ఇతర పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

### సిద్ధిపేట రైల్వే కలకు కేసీఆర్ సాకారం

సిద్ధిపేట రైల్వే కలను సీఎం కేసీఆర్ సాకారం చేశారని మంత్రి తెలిపారు. మనోహరాబాద్ %––% కొత్తపల్లి రైల్వే ఏర్పాటుకు కావాల్సిన మొత్తం భూసేకరణ, అయ్యే మొత్తం ఖర్చులో మూడోవంతు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నదని, అగ్రిమెంట్‌కు అనుగుణంగా ఇప్పటికే రూ.500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇప్పటికే ఫేజ్–1 ద్వారా హైదరాబాద్ నుంచి మనోహరాబాద్ మీదుగా గజ్వేల్ వరకు 44 కిలోమీటర్ల రైలు సేవలు ప్రారంభమై రాకపోకలు సాగిస్తున్నదని చెప్పారు. ఫేజ్ –2 ద్వారా గజ్వేల్ నుంచి సిద్ధిపేట వరకు పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.

### బీజేపీ ముమ్మాటికి రైతు వ్యతిరేక సర్కార్

రాష్ట్రంలో ఉపాధిహామీ పథకంలో నిర్మించిన రైతు కల్లాల డబ్బులు రూ.150 కోట్లు తిరిగి ఇవ్వాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేచీ పెడుతున్నదని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆ డబ్బులు తిరిగిస్తేనే ఇతర బిల్లులు చెల్లిస్తామని బెట్టు చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ సర్కార్ రైతు సంక్షేమానికి కృషి చేస్తుంటే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నదని మండిపడ్డారు. మధ్యప్రదేశ్‌లో ఎరువులు దొరక్క క్యూలైన్‌లో నిలబడిన ఏడుగురు రైతులు మరణించిన విషయాన్ని గుర్తుచేశారు.

## ఎమ్మెల్యేలకు ఎర కేసుపైనే ఈడీ ప్రశ్నించింది

-మొదటి పేజి తరువాయి

వ్యక్తిగ త విషయాలతో పాటు మొయినాబాద్ ఫాంహౌజ్‌లో బీజేపీ దొంగస్వాముల వేషంలో ఎమ్మెల్యేల కొనుగోలుకు ఎలా ప్రయత్నించారని అధికారులు ఆరా తీశారని చెప్పారు. ‘ఇది పూర్తిగా ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకు సంబంధించిన విచారణ మాత్రమే’అని ఈడీ అధికారులు చెప్పారని తెలిపారు.
అధికారులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పానని, ఎమ్మెల్యేల కొనుగోలు కేసులోనే ఈడీ నోటీసులు ఇచ్చిందని అధికారుల తీరుతో స్పష్టమైందని తెలిపారు. ఎమ్మెల్యేల కొనుగోలుకు ప్రయత్నించారని తాను ఫిర్యాదు చేస్తే, ఫిర్యాదులోని అంశాలను కాకుండా ఫిర్యాదుదారుడినైన తనను ఈడీ ప్రశ్నించటం ఏమిటని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాన్ని బయటపెట్టినందుకే బీజేపీ కక్షగట్టిందని ఆరోపించారు. అయ్యప్ప దీక్షలో ఉన్నా చట్టాన్ని గౌరవించే బాధ్యతగల పౌరుడిగా ఈడీ అధికారుల ప్రశ్నలకు సమాధానం చెప్పానని, 27న మళ్లీ హాజరు కావాలని అధికారులు కోరారని పేర్కొన్నారు.

## కేసీఆర్‌తో పంజాబ్ సీఎం భేటీ

-మొదటి పేజి తరువాయి

కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు బాల సుమన్, గువ్వల బాలరాజు, ఏ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, సీఎస్ సోమేశ్ కుమార్, సీఎం కార్యదర్శి భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీ ఎస్ వేణుగోపాలాచారి, సివిల్ సైప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఈడిగ ఆంజనేయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిరూపిస్తవా..! చెప్పుదెబ్బలు తింటవా?

-మొదటి పేజి తరువాయి

ప్రచారం చేసుకొంటున్న బండి సంజయ్.. దమ్ముంటే సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్ తీసుకురావాలని మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. ‘సిరిసిల్ల ఎమ్మెల్యేగా గత ఎనిమిదేండ్ల నుంచి ఎక్కని కొండ లేదు.. మొక్కని బండ లేదు. ఢిల్లీలో ఉండే ప్రతి అడ్డమైన మంత్రి దగ్గరికి పోయి దండం పెట్టినా కనికరించలేదు. నేను తెలంగాణ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రిని, సిరిసిల్ల ఎమ్మెల్యేగా నేత కార్మికుల పక్షాన అడుగుతున్న.. ఆ ప్రాంతానికి మెగా పవర్‌లూం ఇవ్వండి అని అడిగితే దున్నపోతుపై వానపడ్డట్టు కేంద్రం వ్యవహరించింది’ అని మండిపడ్డారు. ‘కరీంనగర్‌కు ట్రిపుల్ ఐటీ ఇవ్వాలని బోయినపల్లి వినోద్‌కుమార్ ఎంపీగా ఉన్నప్పటి నుంచి అడుగుతున్నాం. కమలాపూర్‌లో హ్యాండ్లూం క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగాం.. తెచ్చావా? కరీంనగర్‌లోని తీగల గుట్టపల్లి రైల్వే జంక్షన్ వద్ద ఆర్‌వోబీ అడిగితే.. రైల్వే, నేషనల్ హైవే డిపార్ట్‌మెంట్లతో మాట్లాడి అది కూడా తెచ్చే మొఖం లేదు నీకు. వేములవాడ గుడికి రూ.500 కోట్లు తేవాలన్నా, సిరిసిల్లకు మెగా క్లస్టర్, హ్యాండ్లూమ్ క్లస్టర్ తేవాలన్నా మీకు ఇదే ఆఖరి అవకాశం. ఫిబ్రవరిలో పెట్టేదే కేంద్రంలో మీ ప్రభుత్వానికి ఆఖరి బడ్జెట్. 2024లో పెట్టేది ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్. అందులో ఎలాంటి అవకాశం ఉండదు. ఇప్పటికైనా నీ పలుకుబడి ఉపయోగించి, పనికి మాలిన పాదయాత్రలు, పసలేని విమర్శలు, చిల్లర మాటలు బంద్‌జేసి.. మోదీ దగ్గరికి పోయి నిధులు తీసుకురా’ అని సూచించారు. పార్లమెంటు సమావేశాల సమయంలో బయట తిరగడం కాదని, పార్లమెంటులోకి వెళ్లి గట్టిగా మాట్లాడాలని హితవు పలికారు. ‘హిందీ రాకపోతే తెలుగులో మాట్లాడు.. అది కూడా రాకపోతే వచ్చిన భాషలో మాట్లాడి కరీంనగర్‌కు నాలుగు పైసలు తీసుకొచ్చి ప్రజలకు ఏమైనా సేవలు చెయ్యి. ఇక్కడ కూసొని తెల్లారి లేస్తే.. కేసీఆర్‌ను తిట్టుడు మానుకో. కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావు. మంత్రాలకు చింతకాయలు రాలవు. మేం ఒక పనిచేస్తే మీరు రెండు పనులు చేయండి. వేములవాడలోని తిప్పాపూర్‌లో మేం వంద పడకల దవాఖాన ఏర్పాటు చేశాం. మీకు చేతనైతే ఇంకా పెద్దాసుపత్రి కట్టాలి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ కాలేజీ పెట్టబోతున్నం. సిరిసిల్ల నేతన్నల బతుకులు మార్చినం. నీకు చేతనైతే కేంద్ర ప్రభుత్వం నుంచి అంతకన్నా పెద్ద పథకం తెచ్చి సంక్షోభంలో ఉన్న కాటన్ పరిశ్రమను అభివృద్ధి చేయాలి’ అని బండి సంజయ్‌కి సవాల్ విసిరారు.

### మారింది పేరు మాత్రమే.. డీఎన్ఏ కాదు

టీఆర్ఎస్ పేరు మాత్రమే మారిందని, డీఎన్ఏ అలాగే ఉన్నదని మంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు. ‘మారింది పార్టీ పేరు మాత్రమే.. మా డీఎన్ఏ, మా నాయకుడు మారలేదు. మా రంగు, మా ఎజెండా అసలే మారలేదు’ అని పేర్కొన్నారు. తెలంగాణలో చేసిన మంచి పనులను దేశవ్యాప్తంగా చేసేందుకే టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిందని తెలిపారు. ఒక సదాశయంతో తెలంగాణ బిడ్డగా కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఢిల్లీతో యుద్ధానికి బయలుదేరారని, జాతీయ భావంతో బీఆర్ఎస్ పేరిట హైదరాబాద్ కేంద్రంగా ముందుకు పోవాలన్న ఆలోచనతో సాగుతున్నారని తెలిపారు. ‘ఇద్దరు గుజరాతోళ్లు జాతీయ పార్టీ నడపొచ్చు.. ఢిల్లీలో బొంగరాలు, చక్రాలు తిప్పొచ్చు.. వాళ్లకు చెప్పులు మోసే ఇక్కడి బానిసలకు ఓట్లేసి గెలిపించాలా? మీ కోసం తెలంగాణ రాష్ట్రం సాధించిన నాయకుడు కేసీఆర్.. ఆయన జాతీయ పార్టీ పెడితే వీళ్లకొచ్చిన నొప్పి, బాధ ఏంది? మీ ఆశ్వీరాదం ఉంటే ఢిల్లీతో కొట్లాడుతాం, ఇంకెవరితోనైనా కొట్లాడుతాం. ఎనిమిదేండ్లలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన నాయకుడు కేసీఆర్.


## డ్రగ్స్ టెస్టుపై కేటీఆర్ వ్యాఖ్యలకు ఎంపీ అర్వింద్ కౌంటర్

-మొదటి పేజి తరువాయి

రూపురేఖలు మారుస్తానని రెండు సార్లు అబద్దపు హామీలు ఇచ్చిన కేటీఆర్.. ప్రజలను మోసం చేసిండని ఎంపీ అర్వింద్ ఆరోపించారు. నిరుద్యోగాలు, రైతు రుణమాఫీ, దళిత బంధు హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మునుగోడు, దుబ్బాకలో చేసిన వాగ్దానాలు మర్చిపోయి ఇప్పుడు డ్రగ్స్ గురించి ఎందుకని విమర్శించారు. దర్యాప్తు సంస్థలు వాటి పని అవి చేసుకుంటున్నాయని.. బీజేపీకి వాటితో సంబంధం లేదని అర్వింద్ అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత ఉన్నారని రుజువైతే ఆమె జైలుకు పోతారన్నారు. అలాగే ఫినిక్స్ లో కేటీఆర్ పేరు ఉంటే అతను కూడా అంతే అంటూ అర్వింద్ వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 80 సీట్లకు పైగానే బీజేపీ గెలుస్తుందని ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు.

# నాయి బ్రాహ్మణులకు అండగా ఉంటాం.. సంకల్ప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే...

**(కుత్బుల్లాపూర్/శుభ తెలంగాణ)**కార్పొరేట్ సెలూన్ల ఏర్పాటును తీవ్రంగా ఖండిస్తూ గత 45 రోజులుగా కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా వద్ద కుత్బుల్లాపూర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నాయి బ్రాహ్మణ సంకల్ప దీక్షను విరమిస్తు మంగళవారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన నాయి బ్రాహ్మణుల సంకల్ప సభలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుంటానని చెప్పారు.సంఘం సభ్యులంతా సమిష్టిగా ఉంటే ఎటువంటి సమస్యలనైనా పరిష్కరించవచ్చని అన్నారు.నాయి బ్రాహ్మణుల విజ్ఞప్తి మేరకు కార్పొరేట్ సెలూన్లను ఏర్పాటు చేయకుండా త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి జీవో జారీ చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో త్వరలో నాయి బ్రాహ్మణులకు కమిటీ హాల్ భవనం నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు పాల్వాయి శ్రీనివాసులు, వికాస్ నాయి, రాచమల్ల బాలకృష్ణ, ఆనంద్,దన్ రాజ్,రిజిస్ట్రేషన్ నెంబర్ 579/2021 అధ్యక్షుడు ఏ.రేణయ్య నాయి, ప్రధాన కార్యదర్శి కే.పరమేష్ నాయి,బి.శ్రీనివాస్ నాయి, చైర్మన్ ఎస్.రవిబాబు నాయి,వర్కింగ్ ప్రెసిడెంట్




బి.సురేష్ నాయి, క్యాషియర్ వి.మహేందర్ నాయి, మీడియా ప్రచార కార్యదర్శి బంటు ప్రవీణ్ నాయి, సలహాదారులు ఎం.బిక్షపతి నాయి,ఉపాధ్యక్షుడు ఎస్ఎంఎస్ సురేష్ నాయి,యు.హనుమంతు నాయి, జాయింట్ సెక్రెటరీ జి.వెంకటేష్ నాయి,టీ.కుమార్ నాయి, గౌరవ అధ్యక్షుడు మైలారం యాదగిరి నాయి, సురేందర్ నాయి,తెలంగాణ రాష్ట్ర ప్రజా యువజన యువశక్తి నాయి, బ్రాహ్మణ సేవా సంఘం సుచిత్ర శ్రీ బాలాజీ నాయి, బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వి .ఎస్ .ఆర్.వెంకట్, సుచిత్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఏ.సాయి నాయి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు గుణాత్మకమైన న్యాయ సేవలను అందించాలి సెషన్స్ జడ్జి పాపి రెడ్డి..

**ప్యానెల్ లాయర్లు, లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేసుకోటం కోసం సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్ - శ్రీ బి పాపి రెడ్డి.**




**(నాంపల్లి /శుభ తెలంగాణ)**జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ, న్యూఢిల్లీ, వారి ఆదేశాల మేరకు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్, వారి ఆధ్వర్యంలో, మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జేష్వాల్, మంగళవారం ప్యానల్ లాయర్లకు, లీగల్ ఏయిడ్ కౌన్సిల్లకు, రిటైనర్ లయర్లకు మీడియేటర్లకు, సెన్సిటైజేషన్ ప్రోగ్రాంను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ప్రోగ్రాంలో భాగంగా మెట్రోపాలిటన్ న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ - సెషన్స్ జడ్జి పాపి రెడ్డి ,ప్యానల్ లాయర్లు, రిటైనర్ లాయర్లు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్, మీడియేటర్ల, అప్‌గ్రేడేషన్ గురించి, లబ్ధిదారులకు గుణాత్మకమైన న్యాయ సేవలను అందేలా చేయడం పైన అవగాహన కల్పించారు.అలాగే క్రిమినల్ ట్రైల్ లో క్రాస్ ఎగ్జానినేషన్ చేసేటపుడు జాగత్తగా చేయాలని తెలియజేసారు.ఒకటవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కుషా గతం లో డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన ఒక కేసు గురించి, న్యాయం వైపు ఆయన నిలబడ్డ తీరుని గురించి వివరించి,ఆ కేసును వాదించి, న్యాయం వైపు నిలబడ్డ అంబేద్కర్ లాగా ప్రతి ఒక్కరూ న్యాయ వాధి ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు, అలాగే ప్రతి ఒక్క న్యాయ వాది న్యాయం తరపున నిలబడి నాయ్యాన్ని గెలిపించాలని కోరారు.అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నారాయణ క్రిమినల్ విచారణలో డిఫెన్స్ న్యాయవాదులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.న్యాయవాది వేణుగోపాల్ సహాయాన్ని బలోపేతం చేయడం - సామర్థ్య పెంపు కార్యక్రమం పైన అవగాహన కల్పించారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

**(కుత్బుల్లాపూర్/శుభ తెలంగాణ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సుందర్ నగర్ లో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో మంగళవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప మహా పడి పూజ ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రంగారావు, సీనియర్ నాయకులు మన్నె రాజు, యావన్న గారి సంతోష్ రెడ్డి, చిన్న వెంకట స్వామి, తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.**



# అంగన్వాడి టీచర్ హైమావతిపై కక్ష సాధింపు

డోర్నకల్ మండలం బూర్గంపాడు గ్రామంలో అంగన్వాడి టీచర్ హైమావతిపై అధికారులు ఎంక్వయిరీ చేశారు.. గతంలో అంగన్వాడి కేంద్రంలో గతంలో జరిగిన సంఘటన లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా అప్పటి అధికారులు ఆమె పై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదే కేంద్రంలో పోస్టింగ్ ఇచ్చారు అప్పటినుండి గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు కంటికి రెప్పలా చూసుకుంటుంది.. గ్రామానికి రమేష్ అంగన్వాడి టీచర్ బూర్గంపాడు అంగన్వాడి కేంద్రంలో వద్దు అని ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశా ప్రకారం సీఈఓ నర్మద అంగన్వాడి సిడిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ లీల, ఎంపీడీవో అపర్ణ, అంగన్వాడి కేంద్రం వచ్చి విచారణ జరిపారు రాయబారుపు రమేష్,కూమారి, ఫిర్యాదు సంతకాలు పెట్టిన వ్యక్తుల్ని అడగ్గా ఈ సంతకాలు మాయగావని మాకు తెలియకుండా మా సంతకాలని ఫోర్జరీ చేశారని తెలిపారు.. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న గర్భిణీ స్త్రీలను హైమవతి పని తీరును అడిగి తెలుసుకున్నారు. హైమవతికి సానుకూలంగా చెప్పడంతో ఇదే విషయాన్ని మీడియా ప్రతినిధులు నర్మదా అడగ్గా హైమవతి పై ఫిర్యాదు ప్రకారం విచారణ జరిపామని ఇందులో రమేష్ కొంతమంది ఫోర్జరీ సంతకాలు పెట్టి ఫిర్యాదు చేశారని తెలిసింది అని ఇదే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని , విచారణలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని కలెక్టర్ లిఖిత పూర్వకంగా ఆందచేస్తామని తెలిపారు..

డోర్నకల్ మండలం బూర్గంపాడు గ్రామంలో అంగన్వాడి టీచర్ హైమావతిపై అధికారులు ఎంక్వయిరీ చేశారు.. గతంలో అంగన్వాడి కేంద్రంలో గతంలో జరిగిన సంఘటన లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా అప్పటి అధికారులు ఆమె పై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదే కేంద్రంలో పోస్టింగ్ ఇచ్చారు అప్పటినుండి గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు కంటికి రెప్పలా చూసుకుంటుంది..

## బాల్యవివాహాలు & బాలల హక్కులు &బాల కార్మిక నిరోధక చట్టంపై అవగాహన సదస్సు



**మేడ్చల్ జిల్లా :**జవహర్ నగర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ లో 19 డివిజన్లో అంగన్వాడి మునిషా టీచర్ ఆధ్వర్యంలో బాలవివాహాల నిరోధక చట్టం, బాల కార్మిక నిరోధ చట్టం, మరియు బాలల హక్కుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి మేకల కావ్య మరియు 19 వా డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మేక లలిత యాదవ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ, రానురాను బాల్య వివాహాలు అధికంగా జరుగుతున్నాయని, వాటిని అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మించుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.అదేవిధంగా పిల్లలందరూ బడికి వెళ్లాలి, పెద్దలందరూ పనికి వెళ్లాలని నినాదంతోటి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందని తెలియజేశారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని 19 వ డివిజన్ కార్పొరేటర్ మేక లలిత యాదవ్ మరి ఒకసారి గుర్తు చేశారు. బాలల సంరక్షణ కొరకు చైల్డ్ హెల్ప్ లైన్ వాళ్ళు 1098 /24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ స్వాతి పాల్గొని పిల్లలందరినీ బడికి పంపించాలని, పౌష్టిక ఆహార లోపంతో ఎవరు బాధపడకూడదని ప్రతి ఒక్కరు అంగన్వాడీలో సేవలు వినియోగించుకోవాలని, బాల్య వివాహల పై జరిగే అనర్థాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ధనలక్ష్మి ,డి సి పి యూ శ్రవణ్ కుమార్ స్వేచ్ఛ వేదిక సొసైటీ డైరెక్టర్ రాజు యాదవ్, చైల్డ్ హెల్ప్ లైన్ సంధ్య రాణి, సఖి నుండీ సునీత ,షీ టీం నుండి యదమా ,క్రై నుండీ మంజుల , దివ్యా దిశ శంకర్, నాగరాజ్, బస్తి లీడర్ వినోద్, దుర్గేష్, కుమార్ స్వామి, రాజు గౌడ్, నర్సింహ, యూసఫ్, మరియు అంగన్వాడి టీచర్స్ బలమని,, వనజాక్షి, కల్యాణి, అనిత,సుజాత, జయా, రాజిత, అనసూయా, శాంత కుమారి, మనోహర, అనిత, అనూరాధ, సరస్వతి, రేణుక, స్వేచ్ఛ వేధిక సొసైటీ కో ఆర్డినేటర్, బాలాజీ, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దేవా నాయక్ ఎన్నిక

- పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
- నాకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు
- రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ
- యువత కదిలి రావాలని పిలుపునిచ్చారు
- భూక్య దేవా నాయక్



**టేకులపల్లి :**మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా భూక్య దేవా నాయక్ ఎన్నిక అవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడు భూక్య దేవా నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేది మహా సముద్రం దాన్ని ఎవరు కదిలించలేరని కొన్ని సమయాలలో ఎంతటి బలవంతుడికైనా కష్టాలు ఎదురవుతాయని అలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఉందని మండలంలో కాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ హయంలోనే రైతులు సుభిక్షంగా ఉన్నారని కానీ ఇప్పుడు రైతులు అయోమయ స్థితిలో ఉన్నారని అన్నారు. మండలంలోని ప్రజలు పూర్తిగా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని నన్ను కూడా ఆదరించాలని ప్రజలను కోరారు. యువత ముందడుగు వేసి కదలి రావాలని యువత తలుచుకుంటే సాధ్యపడనిది ఏది ఉండదని కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపించవలసిన బాధ్యత యువకులదేనని యువకులు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సహకరించిన పెద్దలందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను పెట్టిన పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు స్వప్న రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రకళ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్డి నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్, రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణితంలో ప్రతిభ చూపించిన దుర్గ భవాని



జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునుతుల గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ విద్యార్థి అయిన నూతన గంటి దుర్గాభవాని తండ్రి పేరు శ్రీనివాస్ జిల్లా కేంద్రంలోని మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో భాగంగా విద్యార్థి మ్యాథమెటిక్స్ లో ఘనత సాధించిన విద్యార్థిగా జిల్లా స్థాయిలో ఆరో స్థానంలో నిలిచింది డీఈవో చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది, అలాగే మంగళవారం రోజున ప్రధాన ఉపాధ్యాయులచే ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయుడైన ఎంఎం ఖాన్ చాలా సంతోషాన్ని వ్యక్తపరిచాడు విద్యార్థిని విద్యార్థులకు ఇలాంటి పోటీ పరీక్షలలో పాల్గొనాలని ప్రధానోపాధ్యాయులైన సంపత్ గౌడ్ ఈ ప్రశంస పత్రాన్ని అందిస్తూ విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

# రేపు ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- టీడీపీ నేత ముద్రగడ వంశీ



**ఇల్లందు:**మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రేపు ఖమ్మం లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చెయాలి అని మహబూబాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు ముద్రగడ వంశీ గారి ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ పార్టీ ఉపాధ్యక్షులు ముద్రగడ వంశీ, TNSF రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ తెలుగుదేశం పునర్ వైభవం కోసం రేపు ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందిఅని, తెలుగుదేశం పార్టీ మళ్ళీ రావాలి అని బడుగు బలహీన ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలు కోరుకుంటున్నారు అని

సమాజమే ఒక దేవాలయం

ప్రజలే దేవుళ్ళు అన్న మన ప్రియతమ నాయకుడు నందమూరి తారక రామారావు గారు పటేల్ పట్వారి వ్యవస్థను మండలాలుగా వ్యవస్థ ద్వారా ప్రతి మండలంలో పోలీస్ స్టేషన్ రెవెన్యూ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయాన్ని ఒకే చోట చేర్చారు ప్రజల వద్దకే పాలన తెచ్చారు ఆడబిడ్డలు తండ్రి ఆస్తులు సమాన హక్కు కల్పించి మహిళకు సాధికారతంగా కృషి చేశారు మహిళలకు రిజర్వేషన్ కల్పించి స్కూల్స్ మూడు కిలోమీటర్లకు ఒక స్కూల్ వెల్ఫేర్ హాస్టల్స్ ఇంజనీరింగ్ కాలేజీలు రోడ్లు భవనాలు ట్యాంకులు రేషన్ కార్డ్స్ పక్కా ఇల్లు రెండు రూపాయల కిలో బియ్యం డ్వాక్రా సంఘాలు ఐటి రంగాన్ని తెలుగుదేశం ప్రభుత్వ ఎన్నో సంక్షేమ పథకాలు సీఎం ఈవై చరిత్రత్మక నిర్ణయాలు తీసుకున్న పార్టీ మన తెలుగుదేశం మళ్లీ మన తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం రావాలి ప్రతి కార్యకర్త కోరుకుంటున్నారు అని రేపు జరగబోయే సభను ప్రజలు విజయవంతం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారు నర్సన్న, దాసరి గోపాలకృష్ణ, వినీత్, జె.కె జానీ, రమేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు..!

- కొత్తగూడెం జిల్లాలో అవసరమయ్యే 16వేల కిట్స్ ను సమకూర్చిన అధికారులు
- నేడు లాంఛనంగా కిట్స్ పంపిణి ప్రారంభించనున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**కొత్తగూడెం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మరో అద్భుత పథకం ప్రవేశపెట్టింది. మాతా శిశు సంరక్షణకు పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో విప్లవాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించిన కేసీఆర్ కిట్ సూపర్ హిట్ కాగా, ఇదే స్ఫూర్తితో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లకు రూపకల్పన చేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నేటి నుంచి 9 జిల్లాల్లో కిట్లు పంపిణీ చేసేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. రూ. 50 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల్లోని గర్భిణులకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గర్భిణులకు వరంగా మరో అద్భుతమైన పథకం

కామారెడ్డి నుంచి వర్చువల్గా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి హరీశ్ రావు ప్రారంభించనున్నారు. ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరంలో ఉదయం 11.00 గంటలకు మాతా శిశు కేంద్రంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లాంఛనంగా కిట్స్ పంపిణి ప్రారంభించనున్నారు. అందుకోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాటు చేశారు. జిల్లాకు అవసరమయ్యే 16898 న్యూట్రిషన్ కిట్స్(%ూచీజ%) లు అధికారులు సిద్ధం చేశారు.

**న్యూట్రీషన్ కిట్లలో ఉండేవి..**

1. కిలో న్యూట్రీషన్ మిక్స్ పౌడర్. 2. కిలో ఖర్జూర. 3. ఐరన్ సిరప్ 3 బాటిల్స్.
4. 500 గ్రాముల నెయ్యి. 5. ఆల్బెండజోల్ టాబ్లెట్. 6. కప్పు, 7. ప్లాస్టిక్ బాస్కెట్

# కృష్ణవేణి హాస్పిటల్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలి

- జిల్లా వైద్యశాఖ అధికారికి వినతి పత్రం
- కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ :** జీహెచ్ఎంసీ పరిధిలోని హయత్‌నగర్ పట్టణంలో కృష్ణవేణి హాస్పిటల్ యాజమాన్యం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా బిల్డింగ్ నిర్మాణం చేపట్టి చుట్టుప్రక్కల కాలనీవాసుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని హయత్ నగర్ బస్ డిపో రోడ్డులో నిర్మించిన ఈ హాస్పిటల్ ప్రభుత్వ నిబంధనలన్నింటినీ తుంగలో తొక్కింది. టౌన్ ప్లానింగ్, ఫైర్ సేఫ్టీ ఇతర నిబంధనలేమీ పట్టించుకోకుండా నడి రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపట్టింది. అదేవిధంగా, హాస్పిటల్ గోడల ప్రక్కనే హైటెన్షన్ విద్యుత్ లైను కూడా ఉండడం వల్ల విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని. ప్రజల ప్రాణాలను కాపాడడం ఆసుపత్రుల మౌలిక ధర్మం. కానీ, హయత్‌నగర్ కృష్ణవేణి ఆసుపత్రి యాజమాన్యం మాత్రం ఆ మౌలిక సూత్రాన్ని విస్మరించి, తమ వ్యాపార ప్రయోజనం కోసం ప్రజల ప్రాణాలను హరించే విధంగా వ్యవహరిస్తోంది. ఎన్ఓసి రాకముందే హాస్పటల్ ఎలా నడిపిస్తున్నారని, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,

అపరిసరాల కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులతో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారికి అధికారులను కలిసి వెంటనే ఆస్పటల్ యొక్క గుర్తింపు రద్దు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది..

# అత్యంత పగడ్బందీగా ప్రోటోకాల్






- ఈ నెల 28వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భద్రాచలం పర్యటన
- భారతదేశంలో అత్యంత ప్రోటోకాల్ ఉన్నటు వంటి వ్యక్తి రాష్ట్రపతి - జిల్లా కలెక్టర్ అనుదీప్

**భద్రాద్రి కొత్తగూడెం:** ఈ నెల 28వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భద్రాచలం పర్యటన సందర్భంగా విధులు కేటాయించిన అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మంగళవారం రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లుపై కలెక్టరేట్ సమావేశపు హాలులో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన విధుల గురించి దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత ప్రోటోకాల్ ఉన్నటు వంటి వ్యక్తి రాష్ట్రపతి అని, అధికారులు విధుల నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిర్దేశించిన పనులపై అధికారులు మందస్తుగా పరిశీలన చేసి లోటుపాట్లు రాకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పట్టణాన్ని పరిశుభ్రం చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. రహదారుల వెంబడి వ్యర్థాలను తొలగించాలని చెప్పారు. ప్రసాదు పథకం ద్వారా చేపట్టనున్న పనులతో పాటు మహబూబాబాద్, ఆసిఫాబాద్ లో నిర్మించిన ఏకలవ్య మోడల్ పాఠశాలలు, మిథాని పరిశ్రమను వర్చువల్ ద్వారా రాష్ట్రపతి ప్రారంభించనున్నట్లు చెప్పారు. అధికారులకు కేటాయించిన విధులను ఈ నెల 26వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని ర.భ. అధికారులకు సూచించారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు. దేవస్థానంలో రైలింగ్, ర్యాంపు ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులకు సూచించారు. విధులు కేటాయించిన అధికారులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని చెప్పారు. అగ్నిమాపక వాహనాలు, ఫైర్‌ఎస్టింగ్విష్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్య నిపుణులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూము ఏర్పాటు చేయాలని భద్రాచలం ఆర్డీఓకు సూచించారు. వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నందున ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేయాలని ఈడియంకు సూచించారు. ఎస్పీ డాక్టర్ వినీత్ జి మాట్లాడుతూ కాన్వాయ్ వాహనాలను తనిఖీ చేయాలని ఆర్టీఓకు సూచించారు. ఆగిపోయిన వాహనాలు తొలగించడానికి క్రెయిన్స్, అందుబాటులో ఉంచాలని చెప్పారు. గుర్తింపు కార్డులు జారీ చేసిన అధికారులకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతరులను అనుమతించరని చెప్పారు. అత్యంత పకడ్బందీ పటిష్ట బందోబస్తు ఉంటుందని, అధికారులు కేటాయించిన ప్రాంతాల్లో ఉండాలని చెప్పారు. అధికారులకు విధులు సెక్టార్లుగా విభజించనున్నట్లు చెప్పారు. కేటాయించిన సెక్టార్లుల నుండి వేరొక సెక్టారులోకి అనుమతించరమని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎఎస్పీ రోహిత్ రాజ్, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, ఆర్టిఓ వేణు, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీఓలు స్వర్ణలత, రత్న కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు



**అడ్డగుదూరు మండల:** అడ్డగూడూరు మండలం గట్టుసింగారం గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వీడి ఉప సర్పంచ్ ఏనుగుతల ఎల్లయ్య, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు ఏనుగుతల నాగరాజు, వార్డు మెంబర్ మార్తా వరమ్మ మరియు బిఎస్పి మండల కన్వీనర్ ఇరుగు యాదగిరి వారితో పాటు 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, సింగిల్విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మోత్కూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ తిపిరెడ్డి సావిత్రి మేఘాల రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మండల కో ఆప్షన్ సభ్యులు మాధను అంతోని, గట్టు సింగారం ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్ర రమేష్, స్థానిక సర్పంచ్ మద్ది సత్తయ్య, తెరాస గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నాల నవీన్, తెరాస సీనియర్ నాయకులు మద్ది వెంకన్న, మద్ది వెంకన్న (బూలెట్) అలువాల శంకర్ పనుమటి ప్రభుదాసు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామశాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు టిఆర్ఎస్వి మరియు టిఆర్ఎస్వై యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నెంబరు ప్లేటు లేని వాహనాలు నడపటం నేరం వారం స్పెషల్ డ్రైవ్ లో ఎస్ ఐ ఎం.రమాదేవి



మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. డీఎస్పీ సదయ్య ఆదేశాల మేరకు నెంబరు ప్లేటు లేని వాహనాలపై బయ్యారం ఎస్ ఐ ఎం.రమాదేవి మండల కేంద్రంలో ప్రధాన రహదారులపై మంగళవారం స్పెషల్ డ్రైవ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెంబరు ప్లేట్ లేని వాహనాలు నడపటం నేరమని, దూర భారంతో పనిలేకుండా టు వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలనిఅన్నారు. ప్రమాదాలు చెప్పి రావని హెల్మెంటు ధరించి వాహనాలు నడిపితే ప్రమాదం నుండి ప్రాణాలు కాపాడుకోవచ్చుని అన్నారు. నంబరు ప్లేటు వాహనాలను ఆపి వాటికి నెంబరు ప్లేట్లు పెట్టే విదంగా కృషి చేస్థున్నామని అన్నారు. అదుపులో తీసుకున్న వాహనాలు ఎటువంటి ఫైన్ లు విధించకుండా వాహనదారులకు అవగహన కల్పిస్థున్నట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్సు పాటించి పోలీసు సేవలకు సహకరించాలని కోరారు. వారం రోజుల స్పెషల్ డ్రైవ్ అనంతరం పట్టు బడిన వాహనాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ ఐ రవీందర్, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబ - ఆడపిల్లల పెళ్లికి ఆర్ధిక సహాయం

- శ్రీపేద ప్రజలకు పెన్నిధిగా పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్
- ఆడ బిడ్డ పెండ్లికి అన్నగా ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు
- పెండ్లి కానుకగా 50000/-రూపాయలు అందివేత
- ఫౌండేషన్ సేవలు అంతా ఇంతా కాదు పల్లెలు దాటి పట్నాలకు చేరుకున్న సేవలు



**ఇబ్రహీంపట్నం :** పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ శ్రీపేద ప్రజలకు పెన్నిధిగా మారింది. నిరుపేద ప్రజలకు బాసటగా నిలుస్తూ, కనకయ్య కుమారుడు & ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు చేస్తున్న సేవలు అంతా ఇంతా కాదు. పల్లెలు దాటి పట్నాలకు చేరుతున్న ఆయన సేవలను వెళ్లకట్టలేమని ఈ సందర్భంగా చెప్పుకోవచ్చు. ఈ నేపథ్యంలో మర్రిగూడ మండలం, కుదాస్ పల్లి గ్రామానికి చెందిన మమత పెండ్లి బుదవారం నాడు జరుగుతున్న విషయం తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు కుటుంబానికి భరోసగా నిలిచారు. అమ్మాయి చిన్న తనంలోనే తల్లితండ్రులు చనిపోయిన విషయం సన్నిహితుల ద్వారా తెలుసుకున్నారు. తన పెండ్లి ఖర్చుల నిమిత్తం 50,000/- రూపాయలు మమత పెండ్లి ఖర్చులకు గాను ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ శిరీష, ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, మొగిలి కిషన్, జాల గణేష్, పుప్పాల పాపయ్య, బాస లక్ష్మణ్, చిక్కుల శివలింగం, సైదులు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కడ తీగ లాగితే డొంక కదిలింది

- ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**ఎల్బీనగర్ :** హయత్ నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రోజున మంత్రి శ్రీనివాస్ గౌడ్ మద్యం అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇక తెలంగాణ బ్రాండ్ పేరుతో ఒడిస్సా లో కల్తీ మద్యం తయారీపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందిస్తూ ఇక్కడ తీగ లాగితే డొంక కదిలింది అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు సరఫరా అవుతున్న నకిలీ మద్యం పట్టుకున్న ఎక్సైజ్ అధికారులను మంత్రి అభినందించారు. ఒరిస్సాలోని కటక్ జిల్లా తంగి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆపైపు అటవీ ప్రాంతంలో మద్యం తయారు చేస్తున్నారని చెప్పారు. పక్క రాష్ట్రమైన సొంత రాష్ట్రమైన నకిలీ మద్యం తయారు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టల్బోమని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండడంవల్లే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే నకిలీ మధ్యాన్ని కట్టాడు చేయగలుగుతున్నామని పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇప్పటివరకు ప్రధాన నిందితులు బింగి బాలరాజు గౌడ్, అన్నేపల్లి కొండల్ రెడ్డి, అనుచరుడు పోరండ్ల సంజయ్ కుమార్, గునేటి గోపికృష్ణ, ఒరిస్సాకు చెందిన రంజిత్ సమాల్ తో కలిసి మొత్తం ఐదు మంది నిందితులను అరెస్టు చేశాము. మరి కొంతమందిని పట్టుకుంటారని తెలిపారు. ఇప్పటికే అనుమానం వచ్చి నారాయణగూడలోని ఓ మద్యం దుకాణం లైసెన్స్ రద్దు చేహిచడం జరిగింది. బార్ కోడ్ ఎలాంటి డౌట్ రాకుండా ఈ పన్నాగం పన్నారని చెప్పారు. దాదాపు రూ. 2.5 కోట్ల మద్యాన్ని అధికారులు సీజ్ చేశారని తెలిపారు. గతంలో ఇలాంటి పనులు మాఫియాలు చేస్తుండేవని, కానీ తెలంగాణ వచ్చాక పేకాట, గుడుంబా, అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపడంతో ఆగిపోయిందని చెప్పారు. నకిలీ మద్యం తయారీ గానీ, అమ్మకం గానీ ఎక్కడైనా జరిగితే సమాచారం ఇవ్వాలని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఏ.చంద్రయ్య, ఎక్సైజ్ అధికారులు టీ. రవీందర్ రావు, డీ. అరుణ్ కుమార్, సూర్య ప్రకాష్ రావు, బీ. హనుమంతరావు, జీవన్ కిరణ్, ఇబ్రహీంపట్నం సీఐ శ్రీనివాస్ రెడ్డి,సిఐ. కల్పన, రామకృష్ణ, పీ శ్రీధర్ రావు, జీ శ్రీనివాసరావు, చిరంజీవి, సత్యనారాయణ రావు, యాదయ్య, విష్ణు, వెంకన్న, ఇబ్రహీం పాషా,సరళ, తదితరులు ఉన్నారు.

## బీజేపీ కంచుకోటలో కాంగ్రెస్ గెలుపు.. 200 పంచాయతీల్లో భారీ విజయం

ఆర్ఎస్ఎస్ కంచుకోట అయిన మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీపై కాంగ్రెస్ విజయం సాధించింది. బీజేపీ కంచుకోటలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. నాగ్‌పూర్‌లోని 236 గ్రామ పంచాయతీలకు గాను కాంగ్రెస్ పార్టీ 200 చోట్ల విజయం సాధించింది. ఇక.. నాగ్‌పూర్‌లోని దేవేంద్ర ఫడ్నవీస్ దత్తత గ్రామం ఫెట్రీలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై బీజేపీ డౌన్ ఫాల్ స్టార్ట్ అయ్యిందంటున్నారు పొలిటికల్ అనలిస్టులు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com